



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ | మంగళవారం 24 -06-2025 | సంపుటి ; 01 సంచిక :195 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ


## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెండింగ్ బిల్లులపై చర్చించారు

- తెలంగాణ మంత్రివర్గం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతను సమావేశమైంది
- రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం ఆకృతికి ఆమోదం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్‌కు జూలై 30 లోగా సమగ్ర వివరాలు ఇవ్వాలని నిర్ణయం
- నూతన క్రీడా విధానం కూడా ఆమోదం పొందింది

తెలంగాణ మంత్రివర్గం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతను సమావేశమైంది. రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం ఆకృతికి ఆమోదం లభించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్‌కు జూలై 30లోగా సమగ్ర వివరాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. రేపు సాయంత్రం రైతు నేస్తం సభ నిర్వహిస్తారు. నూతన క్రీడా విధానం కూడా ఆమోదం పొందింది. అన్ని కలెక్టర్ల కార్యాలయాల వద్ద తెలంగాణ తల్లి నమూనా ప్రతిమలను పెట్టాలని నిర్ణయించారు. హుజూరాబాద్ న్యాయ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభిస్తారు. పెండింగ్ బిల్లులపై చర్చించారు.

తెలంగాణ ఆకాంక్ష : తెలంగాణ రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న తరుణంలో.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన క్యాబినెట్ సమావేశం పలు కీలక విధానపరమైన నిర్ణయాలను ఆమోదించింది. నాలుగు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ విచారణ, స్థానిక సంస్థల ఎన్నికలు, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం, క్రీడా విధానం వంటి పలు కీలక అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి, పారదర్శక పాలనకు దోహదపడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

మిగతాది 2 లో...





# పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

### రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి
### హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు
### 28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక
### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి

నిజామాబాద్,జూన్23(ఆకాంక్ష ):
బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి

మిగతాది 2 లో...

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

- సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జూన్ 23(ఆకాంక్ష ):
రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ



మిగతాది 2 లో...

# బిజెపి ఎంపి రఘునందన్ రావుకు బెదిరింపులు

- చంపేస్తామంటూ మావోల పేరుతో కాల్
- ఎంపి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు



మిగతాది 2 లో...

హైదరాబాద్,జూన్ 23(ఆకాంక్ష ):
మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావు

# ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

### మాజీ సిఎస్ శాంతి కుమారి తదితరుల విచారణ



హైదరాబాద్,జూన్ 23(ఆకాంక్ష ):
ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావులను విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) ప్రకారం, ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ అనుమతితో పాటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అనుమతీ తప్పనిసరి. ట్యాపింగ్ చేయాల్సిన నెంబర్ల జాబితాను రివ్యూ కమిటీ పరిశీలించి, అనుమతిని కేంద్రానికి పంపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది. అప్పట్లో సీఎస్‌గా ఉన్న శాంతి కుమారి ఆ లిస్ట్ పంపి టెలికం అనుమతులు తీసుకున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఇప్పటికే అదే కేసులో అప్పటి హోంశాఖ కార్యదర్శి, ప్రస్తుత డీజీపీ జితేందర్,ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్‌లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ చేయగా, తాజాగా శాంతి కుమారి, రఘునందన్ రావులను స్వయంగా

మిగతాది 2 లో...

# రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

- ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,జూన్23(ఆకాంక్ష ):
రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి

మిగతాది 2 లో...



# పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్,జూన్ 23(ఆకాంక్ష ):
తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూములపైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా

మిగతాది 2 లో...

# ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ముందంజ

### గొల్ల కుర్మలను కూడా మోసానికి గురి చేస్తే ఎలా
### మాజీమంత్రి హరీస్ రావు విమర్శలు

హైదరాబాద్,జూన్ 23(ఆకాంక్ష ):
తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలలో ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా ప్రయోజన పథకాలను నిలిపి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్, గ్యాస్ బండకు రాయితీ బంద్, రాజీవ్ యువ వికాసం అమలుకు కాకముందే బంద్, గొర్రెల పంపిణీ మొత్తానికే బంద్.. ఇలా

మిగతాది 2 లో...



## ఏర్పేడు చేరుకున్న యార్లగడ్డ అభిమానుల పాదయాత్ర



**గన్నవరం, ఆకాంక్ష :** గోవిందుని మొక్కులు చెల్లించుకునేందుకు యార్లగడ్డ అభిమానులు చేపట్టిన తిరుమల పాదయాత్ర సోమవారం మధ్యాహ్నానికి రేణిగుంట సమీపంలోని ఏర్పేడుకు చేరుకుంది. గన్నవరం నియోజకవర్గం నుంచి యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే కాలినడకన తిరుపతి వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని యార్లగడ్డ అభిమానులు ఎన్నికల ముందు శ్రీవారికి మొక్కుకున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం వెంకట్రావు 37 వేల ఓట్ల పైచిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో వెంకట్రావ్ అభిమానులు శ్రీవారికి ముడుపులు చెల్లించుకునేందుకు గత ఏడాదికాలంగా ప్రయత్నిస్తూ ఉన్నా ఏదొక అవాంతరం ఎదురవటంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈనెల తొమ్మిదో తేదీ నూతక్కి సునీల్ ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యుల బృందం విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద గల వినాయకుడి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర గా తిరుమలకు బయలుదేరారు. గత 15 రోజుల్లో రోజుకు సగటున 26 కిలోమీటర్లు చొప్పున నడుస్తూ 400 కిలోమీటర్లు పూర్తి చేసుకుని సోమవారం మధ్యాహ్నానికి వీరి పాదయాత్ర ఏర్పేడుకు చేరుకుంది. మంగళవారం సాయంత్రం అలిపిరి చేరుకొని మెట్లమార్గంలో బుధవారం ఉదయానికి తిరుమల చేరుకుంటారు. 26 వ తేదీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. యార్లగడ్డ అభిమానులు కూచిపూడి కిషోర్, మాదల నానీబాబు, చిగురుపాటి సుమంత్, పరుచూరి నరేష్, చింతమనేని శ్రీకృష్ణ, నూకల సందీప్ లు పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటలో నీటి ఎద్దడి వచ్చినప్పుడు ఎత్తిపోతల పథకం ఉపయోగ పడుతుంది:గోపు సత్యనారాయణ




**మచిలీపట్నం, ఆకాంక్ష :** సోమవారం మచిలీపట్నం మండలం లోని కానూరు - తాళ్ళపాలెం లో ఉన్నటువంటి లజ్జబండ డ్రైన్ ని కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు ( మాజీ మార్కెట్యార్డ్ చైర్మన్) గోపు సత్యనారాయణ పరిశీలించారు. తదనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు ఎత్తిపోతల పథకం ద్వారా 2016 లో మొదలు పెట్టి 2019నాటికి లజ్జ బండ డ్రైన్ నుంచి కానూరు తాళ్ళపాలెం వరకు 85 లక్షలతో పైపు లైన్ ప్రారంభించి పూర్తిచేశారని, తర్వాత వచ్చిన %ఎఎజూ% ప్రభుత్వం సదరు డ్రైన్ ను పట్టించుకోకపోవడం వలన అక్కడ ఉన్నటువంటి మోటార్లు కాలిపోయాయని, ఫిల్టర్లు రస్ట్ పట్టాయని, పైపు లీకేజీలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఖరీఫ్ పంటలో నీటి ఎద్దడి వచ్చినప్పుడు ఎత్తిపోతల పథకం ఉపయోగ పడుతుందని అన్నారు.సదరు కార్యక్రమం నందు జనసేన పార్టీ ఇన్చార్జి దివి మహేష్, జొన్నల బాబూరావు, జొన్నల ప్రసాద్ , జొన్నల శ్రీరాములు ,జొన్నల నాగమల్లేశ్వర రావు, సిద్దిరెడ్డి పాండురంగరావు, వంక బక్కయ్య, కందుల బక్కయ్య,కందుల రామలింగేశ్వర రావు , జల్లూరి శ్రీనివాసరావు,శ్రీకాకులపు ఫణీంద్ర , ఇల్లూరి పుల్లయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలంటూ పై.జి.ఆర్.ఎస్ లో ఫిర్యాదు

### అక్టోబర్ 2 లోగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలంటూ సీఎం ఆర్డర్



**మచిలీపట్నం, ఆకాంక్ష :** రోజు విచ్చలవిడిగా ఉపయోగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలంటూ పెడన పట్టణానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి యర్ర సుబ్రహ్మణ్యేశ్వర రావు మచిలీపట్నంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లో నిర్వహించిన మీకోసం-%గా+=ా(జూబఎశ్రీఅఎ స్త్రతీఅవఝఅఎవ తీవసతీవంయిశ్రీ ంఎర్వఎ) శ్రీశీ% ఉన్నత అధికారులకు అర్జీ రూపంలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఆయన అధికారులతో మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలంటూ పోరాటం చేస్తున్నామని గతంలో అనేక స్కూళ్లలో విద్యార్థులకు, ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక దుష్పరిమాణాలు ఉంటాయని అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ ను వాడకాన్ని నిలిపి చేతి సంచులు వాడాలని విజ్ఞప్తి చేస్తూ వారికి ఉచితంగా కలంకారి చేతి సంచులను కూడా పంచిపెట్టామని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పలుచోట్ల ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే దుష్పరిమానాలను బ్యానర్లు రూపంలో పెట్టామని తెలిపారు.అంతేకాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 2 లోగా అన్ని పట్టణాలలో సింగిల్ న్యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని తెలిపారని కూడా అధికారులకు గుర్తు చేశాడు. ఈ సందర్భంగా అధికారులకు కలంకారి చేతి సంచులను సుబ్రహ్మణ్యేశ్వరరావ్ ఇచ్చారు. అధికారులు కూడా ఆ సంచులను తోటి అధికారులకు చూపిస్తూ అందరూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ ను నిషేధించి చేతి సంచులను వాడాలని తెలిపారు.

# మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు చిన్నాభిన్నం:జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గోపి

### మాదకద్రవ్యాల వినియోగంపై టోల్ ఫ్రీ నంబర్ 1972కు కాల్ చేసి సమాచారం అందించండి..




**మచిలీపట్నం, ఆకాంక్ష :** గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంతో సమాజంలోని యువత తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకోకుండా వాటికి దూరంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గోపి కోరారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కృష్ణాజిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో నగరంలో జిల్లా కోర్టు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొని మదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలోని కొన్ని అసాంఘిక శక్తుల వల్ల యువత తప్పుదారి పట్టి మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తును అందించడానికి కృషి చేయాలన్నారు. వ్యవస్థపరంగా మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని, అదేవిధంగా వాటిని అరికట్టడంలో తల్లితండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమన్నారు. ప్రతి నేరం ఘోరం వెనుక ఈ మాదకద్రవ్యాల వినియోగం ముఖ్య భూమిక పోషిస్తుందని, యుక్త వయసుకు వచ్చిన వారి పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి అవసరమన్నారు. వారిలో అనుమానాస్పద ప్రవర్తన గుర్తించి నట్లయితే వారితో స్నేహ పూర్వకంగా వ్యవహరించి వివరాలు రాబట్టాలని, మత్తు పదార్థాలకు బానిస అయినట్లు అనుమానిస్తే వెంటనే వారికి అందుకు సంబంధించిన పునరావాస కేంద్రంలో కౌన్సిలింగ్ ఇప్పించేందుకు నిస్సంకోచంగా ముందుకు రావాలని సూచించారు. మారకద్రవ్యాల నిల్వలు, వినియోగంపై ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్నా టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి.రామకృష్ణయ్య, మచిలీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతురాజు, ఇతర న్యాయ మూర్తులు, అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి:జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖర రావు






**మచిలీపట్నం, ఆకాంక్ష :** ప్రజల నుండి అందుతున్న మీకోసం అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖర రావు జిల్లా అధికారులకు సూచించారు.సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ, కె ఆర్ ఆర్ సి. ఎస్.డి.సి శ్రీదేవి అదనపు ఎస్పీ సత్యనారాయణ, మచిలీపట్నం ఆర్ డి ఓ కే స్వాతిలతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.వార్డు సచివాలయ కార్యదర్శులు డివి భార్గవి, యుఎన్ జ్యోతి, సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఎం ప్రత్యూష ఆర్వీ లక్ష్మి, రాము తదితరులు మాట్లాడుతూ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెంబర్ 5 లో సొంత మండలం పరిగణలోకి తీసుకోవడం వలన తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని అలాకాకుండా సొంత వార్డును తీసుకోవాలని, బదిలీలను అమలు చేయుటకు పనిచేస్తున్న ఉద్యోగుల సీనియారిటీ జాబితా బహిరంగంగా ప్రచురించాలని, తామంతా ఐదు సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్నామని, పదోన్నతికి అర్హత సాధించామని, ప్రతి క్యాటగిరీకి సంబంధించిన పదోన్నతి చానల్ ను ప్రకటించాలని, ఇందుకోసం సరైన మార్గదర్శకాలను విడుదల చేయాలని, బదిలీల ప్రక్రియ అమలుపరిచే ముందే తమకు రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు, 9 నెలల బకాయిలు చెల్లించాలని కోరుతూ అర్జీ అందజేశారు. అంతకుమునుపు డిఆర్ఓ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో కోర్టు ధిక్కరణ కేసులు జలవనరుల శాఖ పరిధిలో 6, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో 17 పెండింగ్ లో ఉన్నాయని వాటికి సంబంధించి వకావత్ లు వెంటనే దాఖలు చేయాలన్నారు. ఐ గాట్ కర్మయోగి ఆన్లైన్ శిక్షణ తరగతులు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వెంటనే పూర్తి చేయాలన్నారు .కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీకోసం అర్జీల పట్ల అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచిస్తోందన్నారు గడువు దాటిన అర్జీలు 60 ఉన్నాయని వాటిని సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలన్నారు. మరలా తెరవబడిన అర్జీలు మొత్తం 204 ఉన్నాయని వాటిలో ప్రధానంగా సర్వే భూ రికార్డులు శాఖలో 116, రెవెన్యూ శాఖలో 54, పంచాయతీరాజ్ శాఖలో 22 అత్యధికంగా పెండింగ్లో ఉన్నాయన్నారు. మరలా తెరువబడిన 38 అర్జీలను సంబంధిత అధికారులు ఇప్పటివరకు అసలు చూడనేలేదని ఇది సరైనది కాదని స్పష్టం చేస్తూ ఇకనైనా పరిశీలించి తగిన విధంగా పరిష్కరించాలన్నారు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి ఒక అర్జీ ఒక నెల గడువు దాటిన ఇంకా పరిష్కారం కాలేదని వెంటనే దానిపై దృష్టి సారించి పరిష్కరించాలన్నారు.పోలీసు, పంచాయతిరాజ్,సర్వే భూ రికార్డుల సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయనీ తీసుకున్న చర్యల వివరిస్తూ ఎండార్స్మెంటులు సంబంధిత అర్జీదారులకు వెళ్లడం లేదని ఇకనైనా తప్పనిసరిగా అర్జీదారునికి సమాధానం నేరుగా గాని, రిజిస్టర్ పోస్టులో గానీ, వాట్సాప్ ద్వారా గాని పంపాలన్నారు. సమాధానాలు సరిగా అర్జీదారులకు పంపారా లేదో సంబంధిత ఉన్నత అధికారులు మాత్రమే ఆడిట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా పెడనకు చెందిన ఎర్ర సుబ్రహ్మణ్యేశ్వర రావు గత 4 సంవత్సరాలుగా ప్లాస్టిక్ నిషేధయ పర్యావరణ పరిరక్షణ పేరుతో చేపట్టిన ఉద్యమంలో భాగంగా పెడన కలంకారి గుడ్డ సంచులను డీఆర్ఓ కె.ఆర్.సి.డి.సి అదనపు ఎస్పీ ఆర్డీవో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు రహదారులు భవనాలు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ లు లోకేష్, నటరాజు డీఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, మార్కెటింగ్ ఏడి నిత్యానందము, ఉద్యాన అధికారి జే జ్యోతి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వండి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




- **అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపండి..**
- **అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని సహించను..**

**విజయవాడ, ఆకాంక్ష :** అర్జీల పరిష్కారంలో నాణ్యతకు, సంతృప్తి స్థాయికి ప్రాధాన్యమివ్వాలని, అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోనని పునరావృతం కాకుండా అర్జీలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కార మార్గం లభిస్తుందని ఎంతో ఆశతో గ్రీవెన్స్ సెల్ను ఆశ్రయిస్తున్నారన్నారు. వారి నమ్మకానికి మరింత బలం చేకూర్చే విధంగా నాణ్యతా ప్రమాణాలతో పునరావృతం కాకుండా ఆర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశించిన సమయానికి సమస్యలకు పరిష్కారం చూపాల్సిందేనని ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించినా సహించబోనని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. మానవతాదృక్పథంతో సానుకూలతతో సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలన్నారు. స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి కిందిస్థాయి అధికారులు సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని సమస్యలను పరిష్కరించి ఆర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని సరవేర్చాలన్నారు. ఇకపై ఆర్జీల పరిష్కారంపై తాను ప్రతి రోజు సమీక్ష నిర్వహిస్తానని ఆర్జీల పరిష్కారంలో సరైన కారణం లేకుండా జాప్యం జరిగినా, నాణ్యత లేకున్నా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అర్జీల స్వీకరణలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మహేశ్వరరావు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ మేలుకొలిపే జ్వాలగా శ్యామప్రసాద్ ముఖర్జీ

డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎంపీ:భువనగిరి



**ఆకాంక్ష డెస్క్:** జూన్ 23 స్వర్గీయ శామ్ ప్రసాద్ ముఖేర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా, సంకల్పంతో సిద్ధి ఎలా సాదించగలమో వారి జీవితమే ఒక గొప్ప ఉదాహరణ. వారు జీవితం కాలం నమ్మిన, పోరాడిన సిద్ధాంతం "ఒక దేశంలో, రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు" నడవదు, నడవదు అని పోరాడి చివరకు తానూ నమ్మిన సిద్ధతనికి జీవితాన్ని భారత మాతకు అర్పించిన జ్వాలా స్వర్గీయ ముఖేర్జీ.నాయకత్వానికి పుట్టినవాడు – సేవకు పెరిగినవాడు

## జననం మరియు ప్రాథమిక విద్య

1901 జూలై 6న, కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, భారత మేధోసంపదకు మహోన్నతంగా నిలిచిన సర్ అశుతోష్ ముఖర్జీ కుమారుడు.చిన్ననాటి నుంచే అసాధారణ మేధస్సు కలిగిన ఆయన, ప్రెసిడెన్సీ కళాశాల, కలకత్తా నుండి ఇంగ్లీష్ లో బీఏ, ఆ తర్వాత ఎంఏ మరియు బీఎల్ పూర్తి చేశారు. కేవలం 23 ఏళ్ల వయసులో, లండన్లోని లింకన్ ఇన్ నుండి బారిస్టర్ అయ్యారు %–% బ్రిటిష్ పాలనలో భారతీయుడిగా ఇది ఒక అరుదైన ఘనత. యువ వీసీగా విద్యా పునరుజ్జీవనపు దీపం– విద్యా లోకంలో అసాధారణ స్థానం కేవలం 33 ఏళ్ల వయసులో, ఆయన కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమితులయ్యారు (1934–1938). ఆయన పదవీ కాలంలో:భారతీయ భాషలకు ప్రోత్సాహం,శాస్త్రీయ విద్యాభివృద్ధి,మహిళా విద్యకు ఆసక్తి,విద్య ద్వారా జాతీయత చైతన్యాన్ని ప్రేరేపించడం."విద్య అంటే కేవలం పాఠాలు కాదు అది దేశానికి ఆత్మను నూరిపోసే సాధనం" అని వారి నమ్మకం.దేశ విభజన రాజకీయాలను ఎదిరించిన జాతీయవాది.కాంగ్రెస్, హిందూ మహాసభ, జాతీయ చైతన్యంప్రారంభంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పట్ల మానసిక అనురక్తితో రాజకీయ జీవితం ప్రారంభించిన ముఖర్జీ, 1929లో బెంగాల్ శాసన మండలికి ఎన్నికయ్యారు. అయితే, కాంగ్రెస్ ముస్లిం లీగకు అండగా వ్యవహరించడాన్ని చూసి ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆ తరువాత 1943 నుండి 1946 వరకు హిందూ మహాసభ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన ప్రయత్నం హిందూ స్వాభిమానం పేరుతో విభజనకు వ్యతిరేకంగా జాతీయ ఐక్యతకు తన శక్తినంతా వడ్డారు. ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, సేవాతత్ర్వయంతో బెంగాల్ కరువు (1943) సమయంలో ఆయన బెంగాల్లో లో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి బ్రిటిష్ పాలనలోని నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు.

## ఒక దేశం, రెండు భిన్న అభిప్రాయాలు:

1947 ఆగస్టు 15న, భారత స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ తొలి కేబినెట్లో పరిశ్రమలు మరియు సరఫరా శాఖ మంత్రిగా నియమితులైన ముఖర్జీ, త్వరలోనే ఆలోచనాత్మక విభేదాలకు గురయ్యారు. నెహ్రూ విధానాలు దేశాన్ని బలహీన పరచడమే కాకుండా, మున్ముందు దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుంది అని అనినిత్యం నెహ్రూ తో ధార్మిక, జాతీయ, భారత భవిష్యత్తు పై వివాదం కొనసాగింది.

## ప్రధాన విభేదాలు:

భారత విభజన: మత పునాది మీద దేశాన్ని చీల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కాశ్మీర్: ఆర్టికల్ 370ను వ్యతిరేకిస్తూ, ఇది దేశాన్ని చీల్చుతుందని హెచ్చరించారు.అల్పసంఖ్యాక వర్గాల తీరుపై విమర్శలు– పాకిస్తాన్పై నెహ్రూ అనుకూల వైఖరిని ధ్వజమెత్తారు.నెహ్రూ–లియాకత్ ఒప్పందం (1950): తూర్పు పాకిస్తాన్లో హిందువుల హక్కులను (బాంగ్లాదేశ్)నిర్లక్ష్యం చేయడమని విమర్శించారు.1950 ఏప్రిల్లో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేసి ఇలా ప్రకటించారు:"దేశాన్ని బలహీనపరిచే విధానాల్లో భాగస్వామిగా ఉండలేను"

## జన సంఘ్ -ఓ ఆశా దీపం.

దేశ భక్తి, జాతీయవాదం, భారత మూల ధర్మం ఆధారంగా భారతను నిర్మించే దిశగా, భారతీయ జన సంఘ్ స్థాపించారు, అదే నేటి ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పార్టీ "భారతీయ జనతా పార్టీ". అది 1951 లో %=లూ% మద్దతుతో ప్రారంభించడం జరిగింది.

## ఆయన ధ్యేయం:

ఒక దేశం – ఒక రాజ్యాంగం– ఒక జెండా,సాంస్కృతిక జాతీయత,ఆర్థిక స్వేచ్ఛకు తోడు దేశ భద్రత,ప్రత్యేక హోదా అనే భావనను తిరస్కరించడం

## ప్రసిద్ధ నినాదం:

"ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు ప్రధానులు, రెండు జెండాలు కుదరదు!" ధర్మ రాజ్యానికి న్యాయ మేధావి సంభాషణలలో పరిపక్వత రాజ్యాంగంపై అవగాహన.ఆయన రాజ్యాంగ రచనా కమిటీ సభ్యుడు కాకపోయినా, సంసత్తులో చేసిన ప్రసంగాలు ఆలోచనాత్మకంగా, దూరదృష్టితో ఉండేవి.

## ఆయన హెచ్చరించిన విషయాలు:

ఆర్టికల్ 370 వల్ల దేశ విభజన ప్రమాదం,సెక్యులరిజం పేరిట %ష్టఱ% ఓటు బ్యాంకు రాజకీయాలు,అత్యధిక రాష్ట్రల ఆర్థిక నియంత్రణ సరి కాదు,ఆయన సూచించినది. ధ్యాత్మిక ప్రజాస్వామ్యం మరియు వికేంద్రీకరణతో కూడిన ఐక్యత,కాశ్మీర్లో బలిదానం – ఇప్పటికీ అడిగే ప్రశ్నలకు సమాధానం లేదు తుదిశ్వాస తీసుకున్న త్యాగయాత్ర. అప్పట్లో నెహ్రూ తెచ్చిన ఆర్టికల్ 370 కారణంగా భారతీయులు కాశ్మీర్ కు వెళ్లాలంటే పర్మిట్ ( వీసా లాగ) తీసుకోవాలి. కానీ దేశ భక్తి, దేశ ఐక్యతకు కట్టుబడిన స్వర్గీయ ముఖేర్జీ గారు, పర్మిట్ అనే పదాన్ని వ్యతిరేకిస్తూ""జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ? (జన్మనిచ్చిన తల్లి, మాతృ దేశం స్వర్గానికంటే గొప్పవి) అనే స్ఫూర్తితో 1953లో, ఆర్టికల్ 370ను వ్యతిరేకిస్తూ, కాశ్మీర్లో అనుమతి లేకుండా ప్రవేశించేందుకు కాశ్మీర్ సత్యాగ్రహం చేపట్టారు. కానీ దేశానికి ఐక్యత దీపంగా ఎదుగుతున్న స్వర్గీయ ముఖేర్జీ గారిని షేక్ అబ్దుల్లాహ్ ప్రభుత్వం మే 11న అరెస్ట్ చేసి, నిశాత్ గార్డెన్లో (శ్రీనగర్) నిర్బంధంలో ఉంచారు. జూన్ 23, 1953న సందేహాస్పద పరిస్థితుల్లో నిర్బంధంలోనే వారు మృతి చెందారు. కేవలం 51 సంవత్సరాలకే వారు తన ప్రాణాన్ని భారత ఐక్యత కొరకు అర్పించారు. వారి మరణానికి కారణం విచారణ జరపాలని అయన తల్లి నెహ్రూ గారిని వేడుకున్న "మౌనమే" సమాధానం అయింది.స్వర్గీయ ముఖేర్జీ గారి ఆర్టికల్ 370 రద్దు అనే సంకల్పాన్ని, సరిగ్గా 66 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీ, ప్రధాన మంత్రి మోడీ గారు 2019 రద్దు చేసి స్వర్గీయ శామ్ ప్రసాద్ ముఖేర్జీ గారి ఆత్మకు నిజమైన నివాళులు అర్పించారు. వారి జీవితం ఆశయ సాధనకు ఒక స్ఫూర్తి. ప్రధానంగా2019లో ఆర్టికల్ 370 రద్దు ఆయన స్వప్నానికి న్యాయంసాంస్కృతిక జాతీయత అనే భావనకు ఉదయంవామనుడిగా మొదలైన బీజేపీ " ఇంతింతై వటుడింతయై" ఈ రోజు ప్రపంచంలో అత్యంతపెద్దయిన రాజకీయ పార్టీగా అవతీరంచటానికి స్వర్గీయ ముఖేర్జీ బలిదానం బలమైన స్ఫూర్తి అయ్యింది.డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, కేవలం రాజకీయ నాయకుడు కాదు. అయన ఒక దేశభక్తుడు, శాస్త్రవేత్త, విద్యావేత్త, సంస్థాపకుడు, చివరికి జాతీయ ఐక్యత కోసం ప్రాణం అర్పించిన వీరుడు. జీవితం న తు కాలతః, కర్మణా ఏవ శోభతే! అంటే మనం ఎన్ని రాజులు జీవించాము అన్నది కాదు, ఎలా జీవించాం అనేదే ముఖ్యం.


# 69 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు

- పేదల సొంతింటి కళ నెరవేరుస్తున్నాం..
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..
- నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం..
- అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు....



**పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి మండలం పెద్దకల్వల మరియు పెద్ద బొంకూరు, దస్తగిరిపల్లి గ్రామాల్లో రూ.69 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పార్టీలు మరియు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు మన ప్రజా ప్రభుత్వం దూరంగా ఉంటుందని అన్నారు. గత రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు నాయకులు ఎమ్మెల్యే కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిల్ల మల్లన్న, బండారి రామ్మూర్తి, దండనవేణి రాజేందర్, కలవేన మహేందర్, కరెంగుల రమేష్, ఆర్మూటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, సరోత్తం రెడ్డి, మిట్టపల్లి శ్రీకాంత్, మిట్టపల్లి కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, డా. రమేష్, చెవుల తిరుపతి, సలేంద్ర రాజయ్య, ఉప్పు కొమురయ్య, వినోద్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ ను బెదిరించిన సంఘటనలో కేసు నమోదు: సీఐ



**పులివెందుల జూన్ 23 (ఆకాంక్ష ):** మాజీ మంత్రి వివేక హత్య కేసులో ఏ–టు నిందితుడిగా ఉన్న యాదాటి సునీల్ యాదవ్ ను బెదిరించిన సంఘటనకు సంబంధించి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఉలసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన సునీల్ కుమార్ వివాహ దినం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి పట్టణ శివార్లలోని కృష్ణ మందిరానికి వెళ్లారన్నారు. అక్కడ సునీల్ కుమార్ కుటుంబ సభ్యులను వైసిపి సోషల్ యాక్టివేషన్ పవన్ కుమార్, లోకేష్ రెడ్డి తో పాటు మరొకరు కారులో వెంబడించారన్నారు. ఈ విషయాన్ని సదరు సునీల్ కుమార్ యాదవ్ రెండు రోజుల క్రితం తమకు ఫిర్యాదు చేశారని ఉలసయ్య తెలిపారు. కాగా గతంలో హత్య డాక్యుమెంటరీ ఫిలిం సంబంధించి సునీల్ కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులను పవన్ కుమార్ అనే వ్యక్తి అసభ్యకరంగా చిత్రీకరించారన్నారు.ఈ విషయాన్ని కూడా సదరు సునీల్ కుమార్ యాదవ్ తమకు ఫిర్యాదు చేశారని వెల్లడించారు. తనపై ఫిర్యాదు చేశారన్న అక్కసుతో పవన్ కుమార్ పై విధంగా సునీల్ కుమార్ యాదవ్ను బెదిరింపులకు పాల్పడి ఉంటారన్నారు. సునీల్ కుమార్ ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఉలసయ్య మీడియాకు వెల్లడించారు.

# 11 ఏండ్లలో 29 వేల మందిని ల బలి తీసుకున్న ముంబై లోకల్ రైళ్లు...



**ముంబై(ఆకాంక్ష న్యూస్) :** ముంబై ప్రజల జీవనంలో భాగమైన లోకల్ రైళ్లు.. వారి ప్రాణాలను కూడా బలితీసుకుంటున్నాయి. మహానగరంలో ప్రతిరోజూ ఏదో ఒక మూల రైలు ప్రమాదాల్లో ప్రజలు చనిపోతూనే ఉన్నారు. ఇలా గత పదకొండేండ్ల కాలంలో ఏకంగా 29 వేల మందికిపైగా రైలు ప్రమాదాల్లో మరణించారు. దేశ ఆర్థిక రాజధాని ముంబై ప్రజా రవాణా వ్యవస్థలో సబర్బన్ రైల్వే వ్యవస్థ అత్యంత ప్రధానమైనవి. ఉరుకులు పరుగుల జీవనం గడిపే కోట్లాది మంది రవాణా కష్టాలను లోకల్ రైళ్లు తీరుస్తాయి. నిత్యం రద్దీగా ఉంటే ఈ రైళ్లు.. ఉదయం, సాయంత్రం వేళల్లో జనంతో కిక్కిరిసిపోతాయి. కనిసం నిలబడటానికి కూడా జాగా లేక ప్రజలు వేలాడబుతూ ప్రయాణాలు చేయడం సర్వసాదారణం. అయితే ముంబై ప్రజల జీవనంలో భాగమైన లోకల్ రైళ్లు.. వారి ప్రాణాలను కూడా బలితీసుకుంటున్నాయి. మహానగరంలో ప్రతిరోజూ ఏదో ఒక మూల రైలు ప్రమాదాల్లో ప్రజలు చనిపోతూనే ఉన్నారు. ఇలా గత పదకొండేండ్ల కాలంలో ఏకంగా 29 వేల మందికిపైగా రైలు ప్రమాదాల్లో మరణించారు. వారిలో 8,416 మంది బాధితులను ఇప్పటికీ గుర్తించకపోవడం గమనార్హం. సమాచార హక్కు చట్టం ద్వారా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# నిస్సహాయులకు కొండంత అండ భరోసా



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** నిస్సహాయులకు కొండంత అండగా భరోసా స్వచంద సంస్థ నిలుస్తోంది. సోమవారం స్థానికులు పల్లికొండ రాజేష్ సూచన మేరకు భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమ ఆధ్వర్యంలో రామగుండంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ పలు వీధులకు చెందిన నిరుపేద నిస్సహాయ వృద్ధులకు, నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మీకు ఎలాంటి ఆపద వచ్చినా మాకు తెలియజేయండని, అన్ని రకాలుగా అండగా ఉంటామని నిస్సహాయ వృద్ధులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ రాజేష్ తో పాటు భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమ, డైరెక్టర్ రబ్బాని, సంఘ సేవకులు జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు నింపుతున్న 'ఆరుద్ర'



**పులివెందుల జూన్ 23 (ఆకాంక్ష):** భారత కాలమానమానం ప్రకారం మనకు 27 నక్షత్రాలు( కార్తెలు,) ఉన్నాయి. వీటిలో కొన్ని కార్తెలు రైతులకు బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయి. కార్తెల ఆధారంగా వ్యవసాయం ముడిపడి ఉంది. కొన్ని కార్తెలు వర్షాలకు బలమైన వని పెద్దలు చెబుతుంటారు. ప్రాచీన కాలం నుంచి కూడా కార్తెల ప్రస్తావన ఉంది. ఈ నేపథ్యంలో మృగశిర కార్తె ముగిసి ఆదివారము నుంచి ఆరుద్ర కార్తె ప్రారంభమయ్యింది తెలుగు పంచాగం ప్రకారం ఆరుద్ర కార్తె ల జ్యేష్ఠ మాసం... కృష్ణ పక్షం 22వ రోజున ఆరుద్ర నక్షత్రం ఘడియల్లో ప్రారంభమవుతుంది. ఈ ఏడాది (2025) ఆరుద్ర కార్తె జూన్ 22 ఆదివారం రోజున ఆరుద్ర కార్తె వచ్చింది.. ఆరుద్ర కార్తె వచ్చిందంటే చాలు రైతన్నలు చెరువులు.. కుంటలవైపు చూస్తారు.. అవి ఎప్పుడు నిండుతాయా అని. మరో ముఖ్యవిషయం ఏంటంటే ఆరుద్ర కార్తెలో ఎర్రపురుగులు హల్ చల్ చేస్తాయి.. ఎర్ర పురుగు రైతుకు కనపడిందంటే సంతోషం అంతా ఇంతా కాదు..ఎవుసం తీరు మారినా.. రైతు చేత మారినా.. ఆరుద్రల రాక మారలేదు.. కార్తె బలం తగ్గలేదు. ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదట గుర్తుకొచ్చేవి ఆరుద్ర పురుగులే. వాతావరణం చల్లబడి, తొలకరి జల్లులు కురియగానే నల్లని నేలపై ఇవి ఎర్రని బొట్లుగా మెరుస్తూ కనిపిస్తాయి. వర్షాలు కురుస్తుండటంతో ...మృగశిర కార్తెలోనే ఆరుద్ర పురుగులు నేలపై తిరుగుతూ సందడి చేస్తూ.. రైతులకు ఆనందం కలిగిస్తుంటాయి. అన్నదాతలకు మేలు చేసే ఈ పర్యావరణ నేస్తాలు... ఇప్పటి తరానికి ఇవేవో తెలియదు.. కానీ పల్లెటూళ్లో ఉండే పెద్దవారికి ఓ 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఆ పురుగులు ఏంటో అవి తీసుకొచ్చే మెసేజ్ ఎంటో స్పష్టంగా తెలుసు. ఆరుద్ర కార్తెలో రైతులు పంటలు వేయడానికి అనుకూలమైన సమయంగా భావిస్తారు. ఈ సమయంలో వర్షాలు కురుస్తాయని, భూమి పంటలు వేయడానికి సిద్ధంగా ఉంటుందని నమ్ముతారు.ఆరుద్ర పురుగులు ... రైతులు దుక్కులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి. వీటిని ఏ రైతు చంపడు.. ఎవ్వరినీ చంపనీయడు.. దేవతలకు, వరుణ దేవుడికి ప్రతిరూపంగా వీటిని భావించి కొలుస్తారు.. అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు బాగపడి చెరువులు.. కుంటలు నిండుతాయనుకుంటే మనుషులకు కనిపిస్తాయి. ఈ పురుగులు గ్రామా కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఎందుకంటే ఆరుద్ర కార్తెతో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. బీడువారిన నేతలపై తొలకరి జల్లులు పడగానే బిలబిలమంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వచ్చేస్తాయి. అలా ఆరుద్రపురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ..రైతన్నలు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. ఎర్రగా..బొద్దుగా..చక్కటి రంగులో మెరిసిపోయే ఈ అందమైన పురుగులు తొలకరి వర్షాలు కురవగానే కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి. వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని ఆరుద్ర పురుగు అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. సాధారణంగా ఈ ఆరుద్ర పురుగులు ఆరుద్ర కార్తెలో కనిపిస్తాయి.మనిషి స్వార్థం కోసం విచ్చలవిలవిడి ఎరువులు , రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్యకాసారంగా మారుస్తున్నాడు. దీంతో వీటి ఉనికి ప్రమాదం ఏర్పడింది. ఆరుద్ర కార్తె రానే వచ్చింది. ఖరీఫ్ సమయం కూడా వచ్చేసింది. అతను పగను కూడా అనుకూలించాయి. దేవుడి దయవల్ల కాస్త పదో వర్షాలు రావడంతో రైతన్నలు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ వివిధ పంటల సాగుకు సన్నద్ధమయ్యారు. ఆరుగాలం కష్టించే రైతన్నకు పకృతి అన్ని విధాలా సహకరించాలని ఆశిద్దాం.

# సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

## ప్రజ్వల్ సంస్థ సహకారంతో అధిక దిగుబడిని సాధించాను

## ఒకప్పుడు అప్పుల ఊబిలో ఇప్పుడు పదిమందికి మార్గదర్శి


## గ్రామస్థాయి నుంచి దేశం ఎల్లలు దాటి ప్రసంగం

## ప్రజ్వల్ సంస్థ సభ్యురాలు ఎడ్ల రజిత



**శాయంపేట తెలంగాణ చరిత్ర జూన్ 22:** శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన ఎడ్ల రజిత బీసీఐ నియమాలకు అనుకూలంగా పత్తిని పండించిన రైతుగా టర్కీ దేశంలో రెండు రోజుల పాటు జరిగిన ఇంపాక్ట్ ప్యానెల్ ట్రైనింగ్ కార్యక్రమానికి హాజరైన వివిధ దేశాల నిధులతో మాట్లాడుతూ తాను వ్యవసాయంలో అవలంబించినటువంటి పద్ధతులను వివరించారు తనకున్నటువంటి ఆరెకరాల చిలకల లో పత్తి పంట పండిస్తున్నానని రసైనిక ఎరువుల కారణంగా ఒకప్పుడు తన భర్త ఉత్పత్తిత్తులు సంబంధిత వ్యాధితో బాధపడ్డాడని అప్పుల ఉబిలో ఉన్న నాకు ప్రజ్వల్ సంస్థ ఎంతగానో తోడ్పడిందని అన్నారు 12 సంవత్సరాలుగా గజ్వేల్ సంస్థలు సభ్యురాలుగా ఉన్నానని తన పొలంలో చెరువులోని మట్టిని ఎరువుగా పోసి వాతావరణ మార్పుల కొరకై భూసార పెంపుదల రైతులకు అతి తక్కువ ధరలో వరంగల్ సూపర్ గోల్డ్, వరంగల్ గోల్డ్ ను అందించడంతోపాటు రైతులు అనునిత్యం నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తూ పంటలో వివిధ రకాల జీవవైవిధ్యాలను ప్రదర్శిస్తూ నాణ్యమైన పత్తి దిగుబడులు సాధించడం కొరకు ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం గత 6 సంవత్సరాల నుండి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు ఈ విధంగా పండించిన పత్తిని ప్రజ్వల్ సంస్థ నేరుగా మార్కెట్ సదుపాయాన్ని కల్పిస్తుందని అన్నారు ప్రతి రైతు రసాయనిక ఎడల వాడకాన్ని తగ్గించి వరంగల్ సూపర్ గోల్డ్ సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడులు పొందాలని అన్నారు

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకై ముఖ్య కార్యకర్తల సమావేశం



మార్పు కావాలి అని కోరుకున్న ప్రతి ఒక్కరూ ఇదేమి మార్పు అని బాధపడుతున్నారు. పంచాయతీ రాజ్ చట్టాన్ని బలోపేతం చేసి గ్రామాలను అభివృద్ధి చేసుకున్నాం. రమణా రెడ్డి గారి బలమే కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీ యొక్క దొంగ హామీల పై,కేసీఆర్ గారు చేసిన అభివృద్ధి పై గ్రామాల్లో చర్చ జరపాలి.

**జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి.**


దీపం ఉండగానే ఇళ్ళు చక్కబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మనమేందో మన పార్టీ సత్తా ఏందో మొన్న జరిగిన సభలో జనసంద్రమే తెలిపింది. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకి అండగా ఉంటాం. ఎన్నిక ఏదైన మనమే అభ్యర్థులుగా ప్రతి కార్యకర్త పనిచేయాలి. ఒక్క పిలుపుతో పనులన్నీ వదిలి వచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.
మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.

# శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతా



**జగిత్యాల :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ ఎస్సై గా బదిలీపై వచ్చిన పాకాల గీతా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో 8మంది ఎస్సై లు బదిలీ కాగా జగిత్యాల- 2 ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి. గీతారెడ్డి సారంగాపూర్ కు బదిలీ అయ్యారు. దాంతో ఆమే బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఎస్సై గీతా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతానన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికడుతానని చెప్పారు. యువత చెడు అలవాట్లకు పోయి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఎస్సై గీతా సూచించారు.

# గండ్ర పరామర్శ...



**భూపాలపల్లి నియోజకవర్గం :** మొగుళ్ళపల్లి మండలం, బంగ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీ. శే కరాబు యువరాజ్ అనారోగ్యంతో మరణించగా వారి చిత్ర పట్టం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు. అదే విధంగా ఇటీవల మారేడుమిల్లి ఎన్కౌంటర్ లో మరణించిన టేకుమట్ల మండలం, వెలిశాల గ్రామ వాస్తవ్యులు కామ్రేడ్ గాజర్ల రవి మరియు ప్రమీల గార్ల చిత్ర పట్టం వద్ద నివాళులర్పించి, గాజర్ల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

# ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ..

# వారికి శుభవార్త చెప్పిన ప్రభుత్వం..



**తెలంగాణ :** తెలంగాణ మంత్రివర్గం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతను సమావేశమైంది. రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం ఆకృతికి ఆమోదం లభించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్‌కు జూలై 30లోగా సమగ్ర వివరాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. రేపు సాయంత్రం రైతు నేస్తం సభ నిర్వహిస్తారు. నూతన క్రీడా విధానం కూడా ఆమోదం పొందింది. అన్ని కలెక్టర్ల కార్యాలయాల వద్ద తెలంగాణ తల్లి నమూనా ప్రతిమలను పెట్టాలని నిర్ణయించారు. హుజూరాబాద్ న్యాయ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభిస్తారు. పెండింగ్ బిల్లులపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న తరుణంలో.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన క్యాబినెట్ సమావేశం పలు కీలక విధానపరమైన నిర్ణయాలను ఆమోదించింది. నాలుగు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ విచారణ, స్థానిక సంస్థల ఎన్నికలు, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం, క్రీడా విధానం వంటి పలు కీలక అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి, పారదర్శక పాలనకు దోహదపడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందిన ముఖ్య నిర్ణయాలలో ఒకటి రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలపడం. ఇది హైదరాబాద్ నగరం చుట్టూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా, నగరానికి నలువైపులా ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నగరాన్ని మరింత సమర్థవంతంగా అనుసంధానిస్తుంది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై మంత్రివర్గంలో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా, లేదా అనే అంశంతో పాటు.. పూర్తి వివరాలను ఈ నెల జూలై 30వ తేదీలోగా కమిషన్‌కు సమర్పించాలని క్యాబినెట్ తీర్మానించింది. కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన సమగ్ర నివేదికను అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై పూర్తి పారదర్శకతను తీసుకురావడానికి, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనడంలో సందేహం లేదు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, రైతు భరోసా నిధుల విడుదల నేపథ్యంలో ప్రతి మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించాలని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో.. మంగళవారం సాయంత్రం 6 గంటలకు సచివాలయం ఎదురుగా రైతు నేస్తం సభను నిర్వహించాలని నిర్ణయించారు. ఇది ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతను చాటి చెబుతుంది. దీంతో పాటు ఆదర్శ రైతులను మళ్లీ తీసుకురానున్నట్లు తెలిపారు. రైతు భరోసా డబ్బులు వచ్చేశాయ్.. అకౌంట్స్ చెక్ చేసుకోండి. వీటితో పాటు.. నూతన క్రీడా విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి, క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, వసతులు కల్పించడానికి ఈ విధానం దోహదపడుతుంది. రాష్ట్రంలో స్పోర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని తీసుకువస్తామన్న ప్రభుత్వ ప్రకటనకు ఇది కొనసాగింపుగా చెప్పుకోవచ్చు. మరో ముఖ్య నిర్ణయం ఏంటంటే.. అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాలను (కొత్త నమూనా) ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది.దఇది రాష్ట్ర అస్తిత్వాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించనుంది. హుజురాబాద్‌లోని న్యాయ కళాశాలలో ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభించాలని కూడా నిర్ణయించారు. ఇది ఆ ప్రాంతంలో విద్యాభివృద్ధికి దోహదపడుతుంది. అంతేకాకుండా.. అన్ని శాఖల పెండింగ్ బిల్లులపై కూడా లోతైన చర్చ జరిగింది


# బోనాల పండుగ స్పెషల్..

# 'బీసీ'ల కోసం ప్రత్యేకం..జూన్ 25న ప్రారంభం..



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో బోనాల పండుగ సందర్భంగా.. బీసీ సంక్షేమ శాఖ 'చేతివృత్తులకు చేయూత' ప్రదర్శన నిర్వహిస్తోంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులు ట్యాంక్ బండ్ వద్ద జరుగుతుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిని ప్రకటించారు. కుమ్మరుల మట్టి పాత్రలు, గౌడన్నల నీరా, మేదరి వెదురు వస్తువులు, చేనేత ఉత్పత్తులు ప్రదర్శనలో ఉంటాయి. తెలంగాణ వంటకాలు, చేపల వంటకాల స్టాల్స్ కూడా ఏర్పాటు చేస్తారు. ప్రవేశం ఉచితం. జంట నగరాల ప్రజలు హాజరై, చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించాలని మంత్రి కోరారు. ఇది కళాకారులకు ఆర్థికంగా సహాయపడుతుంది. బీసీల కోసం జూన్ 25న ప్రారంభం. తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బోనాల ఉత్సవాల సందర్భంగా.. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమ శాఖ ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శనను హైదరాబాద్‌లో నిర్వహించనుంది. ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు.. ఐదు రోజులపాటు కొనసాగే ఈ ప్రదర్శన, ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలోని హెచ్ఎండిఏ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ) గ్రౌండ్‌లో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్, స్థానిక చేతివృత్తుల కళాకారులకు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి, విక్రయించడానికి ఒక గొప్ప వేదికను అందిస్తుంది. తద్వారా వారికి ఆర్థికంగా చేయూత లభిస్తుంది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ ప్రదర్శన వివరాలను వెల్లడించారు. ఈ ఎగ్జిబిషన్‌లో కుమ్మరులు తయారు చేసిన సుందరమైన మట్టి పాత్రలు, గౌడన్నల ప్రత్యేకమైన నీరా స్టాల్, మేదరి కులస్థుల కళాత్మకమైన వెదురు వస్తువులు, పూసల వారి ఆకర్షణీయమైన సామగ్రి అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా.. తెలంగాణ చేనేత కళా వైభవాన్ని చాటే పోచంపల్లి, గద్వాల, నారాయణపేట వంటి ప్రసిద్ధ హ్యాండ్లూమ్ ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన అనేక రకాల కళాకృతులు, వస్తువులు ప్రదర్శనకు, అమ్మకానికి సిద్ధంగా ఉంటాయి. ఈ ప్రదర్శన, సంప్రదాయ కళలను ప్రోత్సహించడంతో పాటు.. ప్రజలకు విభిన్న సంస్కృతులను పరిచయం చేస్తుంది. కేవలం చేతివృత్తుల ఉత్పత్తులు మాత్రమే కాకుండా, ఈ ప్రదర్శనలో నోరూరించే తెలంగాణ వంటకాల స్టాల్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, ఆరోగ్యకరమైన సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర రుచికరమైన భోజన స్టాల్స్‌ను సందర్శకుల కోసం అందుబాటులో ఉంచనున్నారు. ఇది బోనాల ఉత్సవాల సందడిని మరింత పెంచి, ప్రజలకు పండుగ వాతావరణంలో షాపింగ్, ఆహ్లాదకరమైన అనుభూతిని అందిస్తుంది. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుంది. సందర్శకులకు ప్రవేశం పూర్తిగా ఉచితం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ ప్రదర్శనకు హాజరై, చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ప్రదర్శనలు చేతివృత్తుల కళాకారులకు ప్రత్యక్షంగా ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా.. వారి నైపుణ్యాలను, ఉత్పత్తులను విస్తృత ప్రజానీకానికి పరిచయం చేస్తాయి. ఇది వారి కళలను, సంప్రదాయాలను భావి తరాలకు అందించడానికి దోహదపడుతుంది. తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమానికి, సాంప్రదాయ వృత్తులను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. బోనాల వంటి పెద్ద పండుగల సమయంలో ఇటువంటి ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల ఎక్కువ మంది సందర్శకులు వస్తారు. తద్వారా కళాకారుల ఉత్పత్తులకు మంచి విక్రయాలు జరుగుతాయి. ఈ ప్రదర్శన.. బీసీ చేతివృత్తుల కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఒక బలమైన మద్దతుగా నిలుస్తుంది.

# అవకాశం ఇద్దరికీ ఉంది.. కలిసి వాడేసుకుందాం.. తెలంగాణకు చంద్రబాబు సూచన



**ఆకాంక్ష :** బనకచర్ల ప్రాజెక్టు రాయలసీమకు గేమ్ ఛేంజర్‌గా మారుతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గోదావరి నుంచి వృథాగా పోయే 200 టీఎంసీల నీటిని ఉపయోగించుకుంటే రాయలసీమకు మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. ఇది తమ నీటి హక్కులకు భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే, వృథాగా పోయే నీటిని మాత్రమే వాడుకుంటామని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. బనకచర్ల ప్రాజెక్టు పై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాట్లాడిన చంద్రబాబు.. బనకచర్ల ప్రాజెక్టు గురించి మరోసారి ప్రస్తావించారు. బనకచర్ల వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదని చంద్రబాబు అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. గోదావరి నుంచి ఏటా 3000 టీఎంసీల నీరు సముద్రంలో వృథాగా కలిసిపోతోందని చంద్రబాబు వివరించారు. వీటిలో 200 టీఎంసీల నీటిని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఉపయోగించుకుంటే రాయలసీమకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గోదావరి జలాల వినియోగంతో ఇటు ఏపీతో పాటుగా అటు తెలంగాణకూ ఉపయోగకరంగా ఉంటుందని చంద్రబాబు సూచించారు. మిగులు జలాలను రెండు రాష్ట్రాలు వాడుకోవచ్చని సూచించారు. ఎంత వాడుకున్నా కూడా 200 టీఎంసీల కంటే ఎక్కువ నీటిని ఉపయోగించుకునే అవకాశం లేదని చంద్రబాబు అన్నారు. గోదావరి జలాలను పోలవరం ప్రాజెక్టు ద్వారా కృష్ణానది బేసిన్‌లోకి.. అక్కడి నుంచి రాయలసీమలోని పెన్నాబేసిన్‌కు తరలించేందుకు గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి నీటి వివాదాల ట్రైబ్యునల్, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధమని చెబుతోంది. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు భంగం కలిగిస్తుందని తెలంగాణ ప్రభుత్వం వాదన. గోదావరి నదిలో రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులు చేశారు. అయితే బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తమకు కేటాయించిన నీరు దారి మళ్లించే అవకాశం ఉందని, భవిష్యత్తులో సాగు, తాగునీటి అవసరాలను ప్రభావితం చేసే అవకాశం ఉందంటోంది. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలవనరుల శాఖ, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్, ఏపెక్స్ కౌన్సిల్‌కు తెలియజేయకుండా, అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తోంది. అయితే బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం వాదన మరోలా ఉంది. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా సముద్రంలోకి వృథాగా పోయే 200 టీఎంసీల గోదావరి వరద నీటిని ఉపయోగించుకుంటామని ఆయన చెప్తున్నారు. దీని వలన ఎగువ రాష్ట్రాలకు ఎటువంటి నష్టం ఉండదని చెప్తున్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు అయిన నేపథ్యంలో.. దాని లింక్ ప్రాజెక్టు అయిన గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్టబద్ధమైనదేనని ఏపీ ప్రభుత్వం వాదన. సముద్రంలోకి వృథాగా పోయే నీటితో రాయలసీమ ప్రాంతంలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చవచ్చని ఏపీ ప్రభుత్వం చెప్తోంది.

# కాంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్.



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని అంబర్‌పేట జీహెచ్ఎంసీలో ఏఈ మనీషా లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడింది. కాంట్రాక్టర్ బిల్లుల మంజూరుకు ఆమె రూ.15,000 డిమాండ్ చేయగా, ఇప్పటికే రూ.5,000 అందుకుంది. బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో.. అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేశారు. ఏసీబీ అధికారులు ప్రజలకు లంచం డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేయాలని.. టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా సంప్రదించాలని కోరారు. వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఎన్ని దాడులు చేస్తున్నా.. కొందరు ఉద్యోగుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. ఉద్యోగం ప్రమాదంలో పడుతుందని తెలిసినా.. నైతిక విలువలను విస్మరించి లంచాలకు పాల్పడుతూనే ఉన్నారు. తాజాగా.. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) కార్యాలయంలో జరిగిన ఒక సంఘటన దీనిని మరోసారి రుజువు చేసింది. ఒక ప్రభుత్వ అధికారిణి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడింది. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే. అంబర్‌పేట్ జీహెచ్ఎంసీలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా మనీషా పనిచేస్తోంది. ఒక కాంట్రాక్టర్ తన బిల్లుల మంజూరు కోసం మనీషాను సంప్రదించాడు. ఆ బిల్లులను మంజూరు చేయడానికి మనీషా లంచం డిమాండ్ చేసింది. ఇప్పటికే కాంట్రాక్టర్ ఆమెకు రూ.5,000 చెల్లించాడు. ఒప్పందం ప్రకారం.. అదనంగా మరో రూ.15,000 ఇవ్వాలని మనీషా డిమాండ్ చేయడంతో.. బాధితుడైన కాంట్రాక్టర్ ఈ విషయాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాడు. ఏసీబీ అధికారులు బాధితుని ఫిర్యాదును స్వీకరించిన వెంటనే ప్రణాళిక రూపొందించారు. అనుకున్న విధంగానే.. జీహెచ్ఎంసీ కార్యాలయంపై నిఘా ఉంచి, లంచం తీసుకుంటున్న సమయంలోనే మనీషాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె లంచం తీసుకుంటున్న దృశ్యాలు, ఆడియో ఆధారాలు ఏసీబీకి లభించాయి. అనంతరం.. మనీషాపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. తెలంగాణలో ఏసీబీ అధికారులు అవినీతి నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలు కూడా ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినా వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు కోరుతున్నారు. ఇందుకు టోల్ ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్, ఇతర సోషల్ మీడియాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ హామీ ఇస్తుంది. అవినీతి అనేది సమాజ అభివృద్ధికి పెద్ద అవరోధం. ఇది ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు దూరం చేయడమే కాకుండా.. పారదర్శకతను దెబ్బతీస్తుంది. ఏఈ మనీషా అరెస్ట్, ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని.. నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని ఒక హెచ్చరికగా నిలుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో.. ఇలాంటి కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఈ ఘటనపై మరింత లోతైన దర్యాప్తు జరిపి, అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనాన్ని పెంపొందిస్తుంది

# మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమైన మీనాక్షి నటరాజన్..నేతలకు కీలక ఆదేశాలు జారీ..




**ఆకాంక్ష :** ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణలో జిల్లాల పర్యటనలకు సిద్ధమయ్యారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, రాజ్యాంగ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆమె నేతలకు ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, పార్టీలో పదవుల పంపిణీలో సిన్సియారిటీని పరిగణిస్తామని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను నెలకొల్పడానికి విస్తృత పర్యటనలకు సిద్ధమవుతోంది. ఏఐసీసీ (అఖిల భారత కాంగ్రెస్ కమిటీ) రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ త్వరలోనే రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు ప్రకటించారు. ఈ పర్యటనలకు ముందు నియోజకవర్గ స్థాయి నేతలతో ఆమె కీలక సమావేశాన్ని నిర్వహించి.. పార్టీ కార్యక్రమాల అమలుకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మీనాక్షి నటరాజన్ పార్టీ శ్రేణులకు 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ నినాదం మహాత్మాగాంధీ (బాపు) అహింసా సిద్ధాంతం, డా. బి.ఆర్. అంబేద్కర్ (భీమ్) సామాజిక న్యాయం, భారత రాజ్యాంగ (సంవిధాన్) పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని చాటి చెబుతుంది. ముఖ్యంగా.. రాజ్యాంగ పరిరక్షణ కోసం 'జై సంవిధాన్' కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆమె నేతలకు దిశానిర్దేశం చేశారు. ఇది రాజ్యాంగ విలువల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించి.. వాటిని లబ్ధిదారులకు చేరువ చేయడంలో స్థానిక నాయకులు కీలక పాత్ర పోషిస్తారు. ఇది ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుంది. మీనాక్షి నటరాజన్ పార్టీలో సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు. ఇది అంతర్గత విభేదాలను తగ్గించి.. పార్టీని బలోపేతం చేయడానికి అవసరం అవుతుంది. రాబోయే జిల్లా పర్యటనల సందర్భంగా.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి బస చేసి, పరిసరాలను శుభ్రం చేయాలని ఆమె ఆదేశించారు. ఇది ప్రజలతో మమేకమవడానికి, స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఒక మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు. నామినేటెడ్ పోస్టులు రాని వారికి పార్టీలో, ప్రభుత్వంలో తగిన చోటు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తద్వారా నిబద్ధత కలిగిన కార్యకర్తలకు గుర్తింపు లభించనుంది. ఎప్పటి నుంచో పార్టీలో పని చూస్తూ.. ఎలాంటి పదవులు దక్కలేదని అసంతృప్తితో ఉన్నవారికి ఇది ఊరట కల్పించే చర్యగా భావించవచ్చు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని.. దాని ఆధారంగానే పార్టీలో, ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని (నిజాయితీని) కూడా ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. ఇటీవల ఆమె పీసీసీ (ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో జరిగిన జూమ్ మీటింగ్‌లో ఆమె, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌తో కలిసి మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఎలా నియమించాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా, సమాజంలో 'ఎవరి వాటా వారికే' అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతామని ఆమె తెలిపారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఇది పార్టీకి అన్ని వర్గాల ప్రజల మద్దతును పొందడంలో సహాయపడుతుంది.

# సర్పంచ్ ఎన్నికలపై హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు..ఇక రెండు నెలలు మాత్రమే..

**తెలంగాణ :** తెలంగాణ హైకోర్టు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తీర్పును నిల్వ చేసింది. ప్రభుత్వం, ఎన్నికల సంఘం, పిటిషనర్లు తమ వాదనలు వినిపించారు. ఫిబ్రవరిలో జరగాల్సిన ఎన్నికలు ఆలస్యమవ్వడంపై న్యాయస్థానం ప్రశ్నించింది. కుల గణన పూర్తి కాలేదని, మరింత సమయం కావాలని ప్రభుత్వం అడిగింది. ఎన్నికల సంఘం అరవై దినాల గడువు కోరింది. పిటిషనర్లు తక్షణ నిర్వహణ లేదా పాత సర్పంచ్‌ల కొనసాగింపును కోరారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి ముఖ్య ఆధారం అయిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కొనసాగుతున్న ఉత్కంఠకు త్వరలో తెరపడనుంది. ఈ కీలక అంశంపై తెలంగాణ హైకోర్టు సమగ్ర విచారణను చేపట్టి.. తుది తీర్పును రిజర్వులో ఉంచింది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వర్గాల్లో విస్తృతంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు స్థానిక సంస్థల పాత్ర ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరువ చేయడంలో, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో అత్యంత కీలకంగా ఉంటాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల పాలనా వ్యవహారాల్లో స్థానిక సంస్థల ప్రాముఖ్యత అనేది ఎంతో ఉంటుంది. అయితే.. తెలంగాణలో ఈ ఎన్నికల నిర్వహణ సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తోంది. దాదాపు ఆరు నెలల విరామం తర్వాత.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను కోరుతూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు నేడు విచారణ చేపట్టింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ.. అవి ఎందుకు జరగలేదని న్యాయస్థానం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. దీనికి బదులుగా.. రాష్ట్రంలో కుల గణన సర్వే ఇంకా పూర్తి కాలేదని.. దీనివల్ల రిజర్వేషన్ల ప్రక్రియలో జాప్యం జరుగుతుందని, కావునా ఎన్నికల నిర్వహణకు మరింత సమయం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు విన్నవించుకుంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో రిజర్వేషన్లు అత్యంత ముఖ్యమైనవని, అవి పూర్తి కాకుండా ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగబద్ధం కాదని ప్రభుత్వం తన వాదనను వినిపించింది. ఎన్ని రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తారో చెప్పాలని హైకోర్టు ప్రశ్నించగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడానికి కనీసం 60 రోజుల సమయం కావాలని కోర్టును కోరింది. మరోవైపు.. పిటిషనర్లు సైతం కోర్టు ఎదుట తమ వాదనలను బలంగా వినిపించారు. స్థానిక సంస్థల ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లోపే ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధనను ప్రభుత్వం పాటించలేదని వారు హైకోర్టు దృష్టికి తెచ్చారు. ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, లేదా పాత సర్పంచ్‌లనే తాత్కాలికంగా కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థలు లేకపోవడం వల్ల నిధుల వినియోగం, అభివృద్ధి పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోందని పిటిషనర్లు వాదించారు. ఇరు పక్షాల వాదనలను విన్న ఉన్నత న్యాయస్థానం, స్థానిక సంస్థల ఎన్నికలపై తన తీర్పును రిజర్వు చేసింది. ఎన్నికల జాప్యం వల్ల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు/కార్పొరేషన్లలో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో.. ప్రభుత్వ నిధుల వినియోగం, కొత్త పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారం మందగిస్తుంది. ఇది గ్రామీణ, పట్టణ ప్రజల జీవన నాణ్యతపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. హైకోర్టు తీర్పు ఎప్పుడు వస్తుందనేది, దాని ప్రభావం రాష్ట్ర రాజకీయాలపై, ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై ఎలా ఉంటుందనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ తీర్పు స్థానిక సంస్థల భవిష్యత్తును, వాటి ద్వారా ప్రజలకు లభించే సేవలను ఎలా ప్రభావితం చేస్తుందో వేచి చూడాలి.



## అన్నికులాల అభ్యున్నతే నా ధ్యేయం..



**పశ్చిమ నియోజకవర్గం :** తేదీ : 23/06/2025–సోమవారం, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం. ప్రజలిచ్చిన అవకాశాన్ని వారి అభ్యున్నతి,అభివృద్ధి కోసమే నిత్యం పాటుపడతానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు.సోమవారం రోజున హనుమకొండ అలంకరణ జంక్షన్ వద్ద రూ.705.84 లక్షల సీఎంఏ నిధులతో నిర్మించనున్న ఉమ్మడి జిల్లా మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ఓట్లు వేసి,ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లి ఈ రోజు ఇంతటి మహోత్తర కార్యక్రమానికి ఆజ్యం పోసుకున్నానని తెలిపారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురం మండలం 23 జూన్ 2025 :** ఈరోజు గణపురం మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కట్కూరి అశ్వినీ జ్ఞాపకార్థం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 - 2025 పదవ తరగతి పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదవ తరగతి తొలి పరీక్ష అని తన ప్రతిభకు తొలి పట్టా అని, విద్యార్థి జీవితంలో తొలి మధుర జ్ఞాపకమని ఏ విద్యా ఫలితంలోనైనా ముగ్గురి కఠోర శ్రమ దాగి ఉంటుందని గురువు, విద్యార్థి, తల్లిదండ్రుల సమిష్టి కృషి ప్రోత్సాహం వల్లే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందని అన్నారు.6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పరిధిలోని పాఠశాలలో ఉంటూ కష్టపడి చదివి మొదటి స్థానం సాధించడం చాలా గొప్ప విషయమని అన్నారు.

## మహిళా మృతి



**ఆకాంక్ష దినపత్రిక:** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన అబ్బోజు రాజా చారి తన భార్యను అబ్బోజు హేమలత అనుమానం పెంచుకొని ఇష్టం వచ్చినట్లు కొట్టేవాడని గత నాలుగు రోజులుగా క్రితం భార్యాభర్తల మధ్య గొడవల నేపథ్యంలో ఈనెల 20 ఉదయం 8 గంటలకి నా భార్య నీరసంగా ఉందని గ్లూకోజ్ పెట్టి ఇంజక్షన్ ఇవ్వగా అస్వస్థతకు గురైనట్లు గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు పరకాల గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి అక్కడి నుండి శ్రీ చక్ర ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 21 తారీకు రోజున సాయంత్రం 6:30 గంటలకు చనిపోయింది దీంతో తన తండ్రి రాజాచారి గ్లూకోజ్ పెట్టి ఇంజక్షన్ ఇవ్వడం వల్ల తన తల్లి చనిపోయిందని పెద్ద కూతురు శివాని, హేమలత ఫిర్యాదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

## బండి అప్పజెప్పేయ్యరా అబ్బాయ్..



**ఆకాంక్ష :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తన సిబ్బందితో కలసి కాజీపేట చౌరస్తాలో వాహన తనిఖీలో చేసే సమయంలో హన్మకొండ ప్రాంతానికి చెందిన అస్లం అనే వ్యక్తి వాహనానికి సంబందించి పెండింగ్ చలాన్లు తనిఖీ చేయగా ఏకంగా 233 ట్రాఫిక్ చలాన్లను పెండింగ్ లో ఉన్నాయి ఈ చలాన్లు మొత్తం 45,350/- కావడంతో జరిమానా మొత్తం చెల్లించే వరకు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అయినా ఆ బండి 20 ఏళ్ల కిందది.. అమ్మితే 10వేలు కూడా రావు సారు. ఎన్నో కొన్ని 10 వేలు కట్టించుకుని మరొక నెల తర్వాత మరిన్ని కట్టించుకోవాల్సింది. ఇప్పుడేం లాభం ఆ అస్లాం రూపాయి కట్టకుండా బండి మీ దగ్గరే వదిలేసి పోతాడు. నలభై వేలు మీకు కట్టడు ఈ డబ్బుతో ఇంకో బండి కొంటాడు.

## ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య యోగ క్షేమలను అడిగి తెలుసుకున్న తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత గౌరవ శ్రీ" సిరికొండ మధుసూదనచారి



**ఆకాంక్ష :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,, భూపాలపల్లి మండలం,, రూరల్ గ్రామం,, నాగారం గ్రామ వాస్తవ్యుడు మాజీ రైతు కన్వీనర్ పిన్నింటి సమ్మిరెడ్డి గారి కుమారుడు అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని ఏఐజీ (%ూ×+%) ఆసుపత్రి లో చికిత్స పోతున్న విషయాన్ని తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య యోగ క్షేమలను అడిగి తెలుసుకున్న తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత గౌరవ శ్రీ" సిరికొండ మధుసూదనచారి గారు...